www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 10 ఆగస్టు 2023

5



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

11న సిఎం పర్యటన జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-అమలాపురం

స్వయం సహాయక సంఘాల మహిళలకు సున్నా వడ్డీ రాయితీ నిధులు జమ చేసేందుకు ఈనెల 11న సిఎం జగన్ అమలాపురం విచ్చేస్తున్నారని, సిఎం పర్యటన విజయవంతం చేయాలని ఎంపీ చింతా అనురాధ పేర్కొన్నారు. బుధవారం ఆమె స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు వేదిక ఏర్పాట్లను మంత్రి పినిపే విశ్వరూప్ తో కలిసి పరిశీలించారు. అనంతరం విలేకరులతో ఎంపీ మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా జిల్లా కేంద్రం అమలాపురం జరిగే సిఎం జగన్ పర్యటనకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ సిఎం పర్యటనలో సుమారు లక్ష మంది పాల్గొనే స్థాయిలో ఏర్పాటు చేశామన్నారు. కలెక్టర్ హి మాన్షు శుక్లా వేదిక ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎస్పి ఎస్.శ్రీధర్ మున్సిపల్ ఛైర్పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి తదితరులు పాల్గొన్నారు.

మోడీని గద్దెదింపుదాం

కేంద్ర కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద క్విట్ ఇండియా స్ఫూర్తితో మోడీని గద్దెదింపుదాం, దేశాన్ని రక్షించుకుందాం నినాదంతో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా రెవెన్యూ ఆఫీసర్ సత్తిబాబుకి సమర్పించారు.

ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి గుబ్బ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ కనీసవేతనం రూ.26వేలు చేసి అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేయాలని, నిత్యావసరాల ధరలు తగ్గించాలని, పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, మణిపూర్, హర్యానా రాష్ట్రాల్లో హింసను అరికట్టి, బాధితులను ఆదుకోవాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, స్కీం వర్కర్ల అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఉపాధి హామీపథకాన్ని 200 రోజులకు పెంచి కనీస వేతనాలు చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు సమానపనికి, సమానవేతనం చెల్లించాలని, మహిళలపై హింసను అరికట్టి, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటుచేయాలని, ఇపిఎఫ్ కనీస పెన్షన్ రూ.9వేలు చెల్లించాలని, ట్రాన్స్పోర్ట్, హమాలీ, భవన నిర్మాణం, ఆటో

వినతిపత్రం అందజేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

కలెక్టరేట్ ఎదుట ధర్నాచేస్తున్న దృశ్యం

కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రకార్మిక సంఘాలు తలపెట్టిన ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదంగా జరిగింది. అన్నారు. మోడీ ప్రభుత్వానికి 2016లో 13 కేంద్ర కార్మికసంఘాలు పైన పేర్కొన్న డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు.

వీటిలో ఒక్క డిమాండ్నీ కూడా 7ఏళ్లలో మోడీ ప్రభుత్వం పరిష్కరించలేని కారణంగా క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగస్ట్ 9 జైల్ భరో కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తూ విభజన చట్టాన్ని అమలు చేయకపోయినా, ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు ఇస్తామని చెప్పి మాట మార్చి పరిశ్రమలు ఆంధ్రాకు రాకుండా చేసినా, పోలవరం నిధులు ఇవ్వకుండా, నిర్వాసితుల సమస్య మాకు సంబంధం లేదని కుండబద్దలు కొట్టినా, జిఎస్టి నిధులు విడుదల సందర్భంగా స్థానిక సంస్థల్లో పన్నులు పెంచాలని కండిషన్ లు పెడుతున్నా, ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మేస్తున్నా, అదానికి అనుకూలంగా రాష్ట్ర ప్రజలపై భారాలు మోపే 2020 విద్యుత్ చట్టం తెచ్చి రైతులకు ఉచిత కరెంటుకు మంగళం పాడుతున్నా, కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం కుదరదని చెప్తున్నా రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడంలేదన్నారు.

దేశవ్యాప్తంగా ప్రజల, కార్మికుల, రైతుల సమస్యలకు కారణమవుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రశ్నిస్తుంటే వైసిపి ప్రభుత్వం భుజాలు తడుముకుంటూ నిరసనలు తెలుపకుండా జిఒ నెంబర్ ఒకటి లాంటి తెస్తున్నారని అన్నారు. ఈ విషయాలను ప్రజలు గమనిస్తున్నారని, మోడీ విధానాలనే వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అమలుచేస్తూ షెడ్యూల్ పరిశ్రమల్లో కార్మికుల వేతనాలు 15 ఏళ్లనుండి సవరించకుండా అన్యాయం చేస్తున్నారని, భవన నిర్మాణ కార్మికుల కష్టంతో పోగేసుకున్న రూ.2వేల కోట్లు వాడేసుకుని, కార్మికులకు ఇచ్చే సంక్షేమ పథకాలు నిలుపుదల చేశారన్నారు. ఇందుకు ఫలితం 2024 ఎన్నికల్లో కేంద్రంలో మోడీ, వైసిపి జోడి ప్రభుత్వాలు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్మికులు,, కర్షకులు, ప్రజలు ఆయా సమస్యలపై పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ, జనపల్లి మంగాదేవి, తాడి శ్రీరామ్ మూర్తి, కెవిపిఎస్ నాయకులు తులసి రావు, విజయ్, సిఐటియు నాయకులు నిమ్మకాయల వెంకటేష్, వీరబాబు, విప్పర్తి మోహన్ రావు , టి.గోపి, జగడం నాగేశ్వరరావు, సాక్షి, భూషణం, రామకృష్ణ, ఆదికృష్ణ, ప్రకాష్, ప్రసాద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణకు సహకరించాలి

రాజకీయపార్టీలతో సమావేశంలో కలెక్టర్

ప్రజాశక్తి-అమలాపురం

ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణలో పూర్తిగా సహకరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించి ఇంటింటి సర్వే ఓటర్ జాబితా సవరణ అంశాల ప్రక్రియ పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే గత నెల 21 నుంచి ఈ నెల 21 వరకు నిర్వహిస్తారన్నారు. వీరికి సహకారంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఎల్ఎలను నియమించి ఓటర్ల జాబితా ప్రక్రియలో సహకరించినట్లయితే మరింత నాణ్యతతో జాబితా రూపకల్పన చెందేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. వివిధ రాజకీయ పార్టీల

సమావేశంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నేతలు

సూచనలను అనుగుణంగా గ్రామాలలో అధికారుల ద్వారా విస్తృత ప్రచారం చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ స్థితిగతులను తెలపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు, వడ్డి నాగేశ్వరరావు, టిడిపి జనరల్ సెక్రెటరీ అల్లాడి స్వామి నాయుడు, బిజెపి తరఫున చిలకమర్రి కస్తూరి, రవి కపా సాగర్, సిపిఎం తరపున కారెం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

ప్రజాశక్తి-అమలాపురం

మహిళా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు. బుధవారం సిఎం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో మూడో విడత వైఎస్ఆర్ పెళ్ళికానుక, వైఎస్ఆర్ షాదీ తోఫా పథకాల నిధులను వధువుల తల్లుల బ్యాంకు ఖాతాకు బటన్ నొక్కి జమ చేశారు. స్థానిక కలెక్టరేట్ నుంచి మంత్రి, జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లలకు అండగా వైఎస్ఆర్ పెళ్లికానుక, వైఎస్ఆర్ షాదీతోఫా కార్యక్రమాలు నిలుస్తున్నాయన్నారు. నిరుపేద కుటుంబాలలో ఆడపిల్లల వివాహ వేడుకలకు ఆర్థిక భద్రత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ పెళ్లికానుక పథకాన్ని తీసుకుని వచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ విద్యావ్యాప్తికిబాల్యవివాహాలు నిరోధానికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఈ వైయస్ఆర్ కల్యాణ మస్తు, వైయస్ఆర్ షాదీ తోఫా కార్య క్రమాలు దోహదపడు తున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంఎల్సి కె.సూర్య నారాయణ రావు, పి.గన్నవరం ఎంఎల్ఎ కె.చిట్టిబాబు, వక్ఫ్ బోర్డ్ ఛైర్పర్సన్ షేక్ అబ్దుల్ ఖాదర్, హితకారిణి సమాజం అధ్యక్షురాలు కాశీ బాల ముని కుమారి, ఎంపిపి కె.భాగ్యలక్ష్మి, జెడ్పిటిసి సభ్యులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీసులో జాతీయ జెండాల విక్రయం

ప్రజాశక్తి-మండపేట

హర్ ఘూర్ తిరంగ్ తిరంగా కార్యక్రమం లో భాగంగా కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ద్వారా జాతీయ జెండాల విక్రయం ప్రారంభించిందని పోస్ట్మాస్టర్ నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2X 3 అడుగుల సైజ్ లో జాతీయ జెండా కేవలం రూ.25కే పోస్ట్ ఆఫీస్ ల వద్ద లభిస్తున్నాయన్నారు. అంతేకాకుండా పోస్ట్ మాన్ వద్ద జాతీయ జెండాలు ఆర్డర్ చేసుకోవచ్చనన్నారు. గత ఏడాది జాతీయ జెండాల అమ్మకంలో రికార్డ్ స్థాయిలో మండపేట డివిజన్ లో మొదటి స్థానం దక్కిందన్నారు. బుధవారం ఖాతాదారులకు జాతీయ జెండాలు అందజేశారు. కార్యక్రమంలో కెవి.నారాయ ణరావు, కొండపల్లి సూర్యనారాయణ, వి.గోవిందు, ఎండీ ఎం.షరీఫ్, జి.వెంకటరావు, కె. ఈశ్వరరావు, ఎం.అనూష తదితరులు పాల్గొన్నారు.

రోగుల పట్ల సేవా భావంతో మెలగాలి

ప్రజాశక్తి-మండపేట

ఆస్పత్రి వైద్య ఆరోగ్య సిబ్బంది రోగుల పట్ల సేవా భావంతో మెలగాలని ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్, ఎంఎల్ఎవేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక సిహెచ్సి అభివద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన హెచ్డిఎస్ ఫండ్స్ రూ.5 లక్షల నుంచి అత్యవసరమైన వాటిని కొనుగోలు చేయుటకు రూ.3 లక్షలకు ఆమోదించారు. సమావేశంలో సూపరింటెండెంట్ రాధారాణి, కమిటీ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన రోడ్డు పనులతో అవస్థ

ప్రజాశక్తి-మండపేట

అధ్వానంగాను ప్రమాదాలకు నిలయంగా మారిన మండపేట - తాపేశ్వరం రోడ్డు పూర్తి చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వామపక్ష నాయకులు ఎండగట్టారు. బుధవారం స్థానిక కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశం ఎమ్ఆర్పిఎస్ నాయకులు జయరాజు ఆధ్వర్యంలో జరిగింది. సమావేశానికి ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, జనసేన, కాంగ్రెస్, బిజెపి నాయకులు కామన ప్రభాకరరావు, వేగుళ్ల లీలాకష్ణ, ప్రజా సంఘ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత కొంతకాలంగా రోడ్డు పనులు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈనెల 20వ తేదీ తరువాత వేలాది మందితో తాపేశ్వరం రోడ్డును దిగ్బంధిస్తామనిహెచ్చరించారు

కార్టూన్'నిజం'



రాష్ట్రంలో ఏవైతే లేవో... పథకాలకి అవే పేర్లు పెట్టార్రాబాబూ..!!!

లైన్ ఇన్స్పెక్టర్గా రవికుమార్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణ లైన్ ఇన్స్పెక్టర్గా యల్లమిల్లి రవికుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. రాయవరం మండలం నదురుబాద గ్రామ లైన్మ్యాన్గా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై ఆయన రామచంద్రపురం పట్టణంలో లైన్ ఇన్స్పెక్టర్గా చేరారు. ఆయన పట్టణ ఎఇ మేడిశెట్టి వెంకటరమణ కు ప్రమోషన్ ఆర్డర్స్ అందజేశారు. రవికుమార్ని జెఇ కె. సీతారామ దొర, లైన్ ఇన్స్పెక్టర్ జాన్ సుధాకర్, స్థానిక లైన్మెన్లు లోవరాజు, వి. గోవిందు, వి. రవి, పి. గోవిందు, కె.రామకృష్ణ, పి. ప్రసాద్ తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఉద్యోగులంతా స్నేహ భావంతో బాధ్యతా యుతంగా పనిచేయాలని తనకు అభినందనలు తెలిపిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

లైన్ ఇన్స్పెక్టర్ను రవిని అభినందిస్తున్న సిబ్బంది

డాక్టర్ సుమలత సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-ఆలమూరు

వైద్యాధికారి డాక్టర్ ఎమ్.సమతల సేవలు అభినందనీయమని ఎంపిపి, పిహెచ్సిల ఛైర్మన్ తోరాటి లక్ష్మణరావు, జెడ్పిటిసి సభ్యుడు తోరాటి సీతామహాలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని చొప్పెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య అధ్యక్షతన డాక్టర్ సుమలతకు వీడ్కోలు, సత్కార సభ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ స్థానిక పిహెచ్సి ద్వారా రోగులకు డాక్టర్ సుమలత చేసిన వైద్యసేవలనుకొనియాడారు. డాక్టర్ సుమలత కొత్తపేట మండలం అవిడి పిహెచ్సికి బదిలీ అయ్యారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శీనివాస్, సర్పంచులు గుణ్ణం రాంబాబు, దూలం వెంకటలక్ష్మి సత్తిబాబు, ఎఎంసీ ఛైర్మన్ యనమదల నాగేశ్వరరావు, వైసిపి నేతలు వాసన పోతురాజు, జాంపోలు మాణిక్యం, దియ్యన పెద్దకాపు, దొండపాటి చంటి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సుమలతకు అభినందన తెలుపుతున్న దృశ్యం

ఎన్నికకు నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఈదరపల్లి గ్రామపంచాయతీలో ఐదవ వార్డు ఉప ఎన్నిక సందర్భంగా వార్డు మెంబర్గా కొప్పుల సత్య బుధవారం పంచాయతీ కార్యాల యంలో నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో వీరితోపాటు జనసేన నేత కొప్పుల నాగ మానస, కోలా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పూడిక తొలగింపు పరిశీలన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

రైతులు ఎదుర్కొంటున్న ముంపునీటి సమస్యను తొలగించేందుకు రంగరాజు మీడియం డ్రెయిన్లో జరుగుతున్న పూడిక తొలగింపు పనులను తహశీల్దార్ జె.వెంకటేశ్వరి బుధవారం డాక్టర్ వైయస్ఆర్ హార్టీ కల్చర్ యూనివర్శిటీ బోర్డు సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వర్రావుతో కలిసి ఆమె పరిశీలించారు. తహశీల్దార్ వెంట రైతులు రైతులు ఉన్నారు.

పోషణ కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-రాజోలు

అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు ఇచ్చే సంపూర్ణ పోషణ కిట్లు సద్వినియోగం చేసుకోవాలని సోంపల్లి సర్పంచ్ కట్టా శ్రీనివాస రావు, వైస్ ఎంపిపి పొలమూరి శ్యాంబాబు అన్నారు. బుధవారం సొంపల్లి గ్రామంలో ఉన్న మెయిన్, పల్లిపాలెం, ఇందిరా కాలనీ అంగన్వాడీ కేంద్రాలలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోం రేషన్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి శ్రీనివాస రావు, శ్యాంబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మూడు అంగన్వాడీ కేంద్రాల్లో బాలింతలకు, గర్భిణులకు సంపూర్ణ ఆరోగ్య కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ మహిళా పోలీస్ పి.రాధ, అంగన్వాడీ కార్యకర్తలు కె.దుర్గా భవాని, ఉండ్రు కల్పన తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా చెస్ పోటీలు

ప్రజాశక్తి-అమలాపురం

కోనసీమ జిల్లా చెస్ అసోషియేషన్ ఆధ్వర్యంలో బుధవారం అమలాపురం లయన్స్ క్లబ్ లో నిర్వహించిన అండర్-11 చెస్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. జిల్లా నలుమూలల నుండి వచ్చిన చిన్నారులతో సందడి వాతావరణం నెలకొన్నది. ఈ పోటీల ద్వారా ఇద్దరు బాలికలు ఇద్దరు బాలురలను శ్రీకాకుళంలో జరుపుతున్న రాష్ట్ర అండర్-11 పోటీలకు ఎంపిక చేసినట్లు కోనసీమ చెస్ సెక్రటరీ తాడి వెంకట సురేష్ తెలిపారు. విజేతలకు లయన్స్ క్లబ్ ప్రతినిధులు గోకవరపు మల్లికార్జునస్వామి, చిక్కాల సతీష్, తాడి శ్రీదేవి బహుమతులను అందజేశారు. విజేతలను పలువురు అభినందించారు.

అంగన్వాడీకేంద్రాలు, రేషన్ షాపుల్లో తనిఖీలు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

రాష్ట్ర ఫుడ్ కమిటీ సభ్యుడు జక్కంపూడి కిరణ్ బుధవారం పలు గ్రామాల్లో పాఠశాలలో అంగన్ వాడి కేంద్రాలు,రేషన్ షాపులను ఆకస్మిక తనిఖీ చేశారు. సింగరాయపాలెం, వానపల్లిపాలెం గ్రామాలలో అంగన్ వాడి కేంద్రాల పనితీరు పట్ల ఆయన అసంతప్తిని వ్యక్తం చేశారు.భీమనపల్లి,గొల్లవిల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం స్టాకు రిజిస్టర్ లను తనిఖీ చేసిన ఆయన రిజిస్టర్ లు సక్రమంగా లేకపోవడం పట్ల ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజన నిర్వాహకులకు స్టాకు రేజిస్టర్ లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. గొల్లవిల్లి జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును కిరణ్ అని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఐసిడిఎస్ సిడిపిఒ కెవిఎల్ డి.కుమారి, ఎంఇఒ ఎస్.సత్య కృష్ణ, ఎంఎస్ఒ ఎం.భారతి ఉన్నారు.

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

ప్రజాశక్తి-కాట్రేనికోన

గ్రామాల్లో మొక్కలను నాటడం, సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని చెయ్యేరు సర్పంచ్ చెల్లి సురేష్ పేర్కొన్నారు. ప్రధాన రహదారుల్లో రెండు వైపులా, గ్రామంలోని ఖాళీ స్థలాల్లో సుమారు 200 మొక్కలను ఆయన నాటారు. చెయ్యేరు శ్రీనివాస స్వయం ప్రతిపత్తి ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల,ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నామట్టి -నా దేశం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటించే కార్యక్రమం కళాశాల సెక్రెటరీ డి వి ఎన్ ఎస్ వర్మ ఆధ్వర్యంలో విద్యార్థులు చేపట్టారు. కళాశాల ప్రిన్సిపల్ పరమేశ్వర రావు,పాలక వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'గౌతమి'లో హిరోషిమా, నాగసాకి దినోత్సవం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక గౌతమీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో హిరోషిమా నాగసాకి దినోత్సవంనేపథ్యంలో బుధవారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి, జిల్లా విద్యాశాఖాధివారి కమలకుమారి, జిల్లా సైన్స్ అధికారి సుబ్రమణ్యం సారథ్యంలో చేపట్టిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సోమిరెడ్డి మాట్లాడుతూ 1945లో హిరోషిమా, నాగసాకిపై అమెరికా చేసిన అణుబాంబు దాడుల వల్ల ప్రజలు వేలాది మంది చనిపోయారన్నారు.అణు ధార్మిక దుష్పరిమాణాలు ఇప్పటికీ అక్కడి ప్రజలు చవిచూస్తున్నారన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శోభావళి, హిరోషిమా నాగసాకి దినోత్సవ సంబరాల కోఆర్డినేటర్ రామలక్ష్మి, సూర్యలత, రామచంద్రారెడ్డి, సూర్యప్రకాష్, ప్రసాద్, అరుణకిషోర్, రోజా, రజియా బేగం, రూపవతి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి-ఆలమూరు

పెదపళ్ళ గ్రామ సచివాలయం నందు సర్పంచ్ ఏడిద సత్య శ్రీ మెహర్ ప్రసాద్, వైసిపి గ్రామ అధ్యక్షుడు గొడవర్తి వెంకటేష్, సొసైటీ ఛైర్మన్ నెక్కంటి వెంకట్రా యుడు నూతనంగా మం



రేషన్ కార్డులను అందజేస్తున్న ఛైర్మన్

జూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు బుధవారం అందించారు. కార్యక్రమంలో కార్యదర్శి ఓబుల్ రెడ్డి వేణి, నేతలు మేడవరపు లక్ష్మణరావు, దొడ్డ సుబ్బారావు, సిబ్బంది, వాలంటర్లీ పాల్గొన్నారు.

5,6 వార్డుల్లో గడప..గడపకూ ...

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలోని 5,6 వార్డుల్లో గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎంఎల్సి తోట త్రిమూర్తులు, మున్సిపల్ ఛైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణి తదితరులు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పోతంశెట్టి ప్రసాద్,చిట్టూరి సతీష్, కొవ్వాడ బేబీ తదితరులు పాల్గొన్నారు.

ఈదరపల్లిలో టిడిపి సెల్ఫీ ఛాలెంజ్

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం అసెంబ్లీ నియోజ కవర్గ టిడిపి ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో బుధవారం ఈదరపల్లిలోని ఎస్సి కల్యాణ మండపం వద్ద సెల్ఫీ ఛాలంజ్ నిర్వహించారు. ఆనందరావు ఈదరపల్లిలో గత టిడిపి ప్రభుత్వ హయాంలో రూ.కోటితో నిర్మించిన ఎస్సి కల్యాణ మండపం అప్పట్లోనే 90 శాతం నిర్మాణ పనులను టిడిపి పూర్తిచేయగా, అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలోటిడిపి నాయకులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'నాభూమి-నాదేశం'

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల ఆజాదీకా అమృ త్ మహోత్సవ్లో భాగంగా నా భూమి-నాదేశం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.

అమలాపురం రూరల్ : కేంద్ర ప్రభుత్వం ఆజాదీ కా అమత్ మహోత్సవ్లో భాగంగా నా భూమి-నా దేశం పేరిట కొత్త కార్యక్రమాన్ని రూపొందించిందని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎస్. మధుసూదన్ తెలిపారు. వన్నె చింతలపూడలో నా భూమి నా దేశం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన ద్వారా ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి ఎంవీఎస్ ప్రసాదరావు, జిల్లా పంచాయతీ అధికారి వి.కృష్ణకుమారి, సర్పంచ్ నక్క రాజా రత్న నాగవాణి తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం** : కేశనకుర్రు గ్రామ పంచాయితీ పరిధిలో నాభూమి -నాదేశం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ బీర

జెడ్ మేడపాడు లో శిలాపలక ఆవిష్కరణ కార్యక్రమం

సత్యకుమారి సమక్షంలో మండల కన్వీనర్ పిన్నమరాజు వెంకట పతిరాజు ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. వైస్ ఎంపి పి పిన్నమరాజు సత్య నారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు. **మండపేట**: జెడ్.మేడపాడు గ్రామ సచివాలయం వద్ద నా భూమి - నాదేశం శిలాఫలకాన్ని ఎంపిటిసి సభ్యులు దేవు ప్రసాద్ నాయుడు, గ్రామ పార్టీ అధ్యక్షులు తోరం శ్రీనివాస్ లు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి అమరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి.అమరనాథ్ చౌదరి, సచివాలయం కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

గర్భిణులు పౌష్టికాహారం తీసు కోవాలని, పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పిహెచ్సి వైద్యాధికారులు డా. రత్నకుమారి అన్నారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం అంగర పిహెచ్సిలో డాక్టర్ రత్న కుమారి 25 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు

మృతుని కుటుంబానికి రూ.10వేలు అందజేత

ప్రజాశక్తి-మండపేట

స్థానిక 11వ వార్డులో నిమ్మ భాస్కరరావు కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ బీమా మంజూరు అయింది. ఇటీవల భాస్కరరావు అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబానికి ముందుగా మట్టి ఖర్చులు నిమిత్తం రూ.10వేలు వార్డు కౌన్సిలర్ కొవ్వాడ బేబి అప్పన్నబాబు బుధవారం అందజేశారు.

జెసిబిని సీజ్ చేసిన అధికారులు

ప్రజాశక్తి-కాట్రేనికోన

ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా చెరువులు తవ్వుతుండడంతో జెసిబిని రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని సత్యం చెట్టు సమీపంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఒక రైతు జెసిబి తో చెరువు తవ్వుతున్నాడు. ఈ తవ్వకాలపై అందిన ఫిర్యాదు మేరకు కాట్రేనికోన తహశీల్దార్ సత్యనారాయణ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యవతి సంఘటన స్థలానికి చేరుకుని పనులను నిలుపుదల చేసి జెసిబి ని అదుపులోకి తీసుకోవాల్సిందిగా పోలీసులను ఆదేశించారు. తహశీల్దార్ ఆదేశాల మేరకు జెసిబిని స్వాధీనంచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

నాసా కాంటెస్ట్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం-2 శ్రీచైతన్య విద్యార్థులు నాసా ప్రాజెక్ట్ రూపాకల్పన లో తమ ప్రతిభను చూపి జాతీయస్థాయిలో మూడవ బహుమతి గెలుచుకున్నారు. బుధవారం పాఠశాలలో అభినందన సభను ఏర్పాటు చేసి విజేతలను హెచ్ఎం యు.సుధా లక్ష్మి, రీజినల్ ఇంచార్జ్ పిల్లా శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

గద్దర్ మృతికి సంతాపం

ప్రజాశక్తి-రాజోలు:

ప్రజాగాయకుడు గద్దర్ మృతికి రాజోలు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం నియోజకవర్గ కన్వీనర్ ముషిణి రామకృష్ణ ఆధ్వర్యంలో తాటిపాక సెంటర్లో నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు ప్రజాగాయకుడు గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

బావమరుదుల చేతిలో వ్యక్తి హత్య

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ సూర్యనారాయణపురం బుడంపేట మదర్ థెరిసా వీధిలో మద్యం మత్తులో బావ బామ్మర్దుల ఘర్షణలో బావ మరణించిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఒకటవ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొండా శ్రీను(40) డ్రైవర్‌గా సెంట్రల్ జైలు కుటుంబ సభ్యులతో జీవిస్తూ పోర్టులో పని చేస్తున్నాడు. శ్రీను ప్రతిరోజు బుడంపేటలోని అత్త ఇంటికి టిఫిన్ తీసుకొచ్చి ఇస్తుండేవాడు. అలా తీసుకొచ్చిన క్రమంలో బామ్మర్దుల ఘర్షణ దీనిరు. కొండబత్తుల గొల్ల బాబు, కొనాడ శ్రీను కులాయి పైపుతో శ్రీనివాస్ తలపై బలంగా మోదడంతో అక్కడికక్కడే మరణించాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

38 మద్యం సీసాలు సీజ్

ప్రజాశక్తి-చాగల్లు

మార్కొండపాడులో బుధవారం ఎక్సైజ్ సిఐ వి.వి.సత్యనారాయణ సిబ్బందితో కలిసి నిర్వహించిన దాడుల్లో ఒక వ్యక్తి వద్ద నుండి 38 మద్యం బాటిల్ స్వాధీనం పరుచుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

తల్లీబిడ్డల మృతదేహాల స్వాధీనం

ప్రజాశక్తి-రావులపాలెం

గౌతమి గోదావరి నదిలోకి ఆదివారం తెల్లవారుజామున గెంటివేయబడ్డ తల్లీబిడ్డల మృతదేహాలు బుధవారం లభ్యమయ్యాయి. ఏడాది వయస్సున్న జెర్సీ మృతదేహం కోటిపల్లి సమీపంలోని కూళ్లో దొరకగా, తల్లి సుహాసిని మృతదేహం కోటిపల్లి సమీపంలో లభించింది. రెండు మృతదేహాలను సుమారు 5 కిలోమీటర్ల దూరంలో దొరికాయి. నాలుగు రోజుల పాటు గోదావరి నీటిలో నాని పోవడంతో డీకంపోజ్ అయినట్లు రావులపాలెం ఎస్ఐ వెంకటరమణ తెలిపారు. మృతదేహాలను కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి భద్రపరిచారు.

పోలీసుల అదుపులో నిందితుడు

సుహాసినిను చేసిన మహిళ కుటుంబాన్ని నదిలోకి తోసేసిన కిరాతకుడు ఉలవ సురేష్ చౌదరి పోలీసుల అదుపులో ఉన్నట్టు సమాచారం. సుహాసినిను చేస్తున్న మహిళను పిల్లల్ని నదిలోకి తోసేయడానికి గల కారణాలు పోలీసులు పూర్తిస్థాయిలో ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.

భార్యతో గొడవపడి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-కొత్తపేట

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు కొత్తపేట ఎస్ఐ వి.మణికుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బిళ్ళకుర్రు (గ్రామం రోట్టెలపేట) పేట అంబేద్కర్ కాలనీకి చెందిన చింతా యోగేష్ కుమార్ (33) ఈ నెల 7 వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో మద్యం సేవించి ఇంటికి వెళ్ళాడు. భార్యతో భోజనం విషయంలో వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో మనస్తాపం చెంది పడకగదిలో వెళ్లి ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

యానాం వార్తలు

ఐటిఐలో మేరా దేశ్ ఉత్సవాలు

ప్రజాశక్తి - యానాం

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర యానాం ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో బుధవారం సుమారు 75 మొక్కలు నాటారు. మేరీ మిట్టీ - మేరా దేశ్ ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా యువజన అధికారి తిర్రి గోపి తెలిపారు. రిటైర్డ్ దేశ సైనికులు నల్ల వెంకటరమణ, నల్లం నాగేశ్వరరావు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణ సుధాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు చల్ల నరేష్, శ్రీనివాస్ సిద్ధిరెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

యానాం పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రకాశం ఆధ్వర్యంలో స్థానిక పరంపేట వాటర్ ట్యాంక్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ఎఒ మునిస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఖండవల్లి రామకృష్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నీటి ఎద్దడితో ఎండుతున్న వరిచేలు

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలోని దరియాలతిప్ప, కనకాలపేట తదితర ప్రాంతాల పంటలకు సాగు నీరు అందక వరిచేలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొలకరి సాగుకు సాగునీటి కష్టాలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయన్నారు. సాగునీటి ఎద్దడిపై పిడబ్ల్యూడి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. సమస్యకు పరిష్కారం చూపాలని లేనిపక్షంలో తీవ్రస్థాయిలో ఆందోళన చేపడతామని అన్నారు. సాగునీటి ఎద్దడిపై పిడబ్ల్యూడి అసిస్టెంట్ ఇంజనీరు కాళ్ల నాగరాజును వివరణ కోరగా ఇప్పటికే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. సీతారాం నగర్ పంపింగ్ హౌస్ వద్ద మోటార్ల సహాయంతో వరద నీటిని మళ్లించి కాలువల ద్వారా నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

రామచంద్రరావు కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-గండేపల్లి

మండల కేంద్రమైన గండేపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గద్దె రామచంద్రరావు కుమారులను బుధవారం జెడ్‌పిటిసి పరిమి బాబు పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట సంకుపల్లి రమేష్, సర్పంచ్ బిక్కిన గంగాధర్ ఉన్నారు.

పాము కాటుకు గురైన మహిళకు చికిత్స

ప్రజాశక్తి-గండేపల్లి

ఎన్‌టి.రాజాపురం గ్రామానికి చెందిన మహిళ పిల్లి అమ్మాజీ ఎన్‌టి రాజాపురం గ్రామంలో పొలం పనిచేస్తుండగా పాము కరవడంతో ఆమె అపస్మారక స్థితికి గురయ్యింది. వెంటనే జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి నుంచి కాకినాడ జిజిహెచ్‌కు 108లో తరలించారు. జెడ్‌పిటిసి పరిమిబాబు ఆమెకు చేస్తున్న వైద్య సేవలను పర్యవేక్షించారు.

21లోగా ఇంటింటా సర్వే పూర్తి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఎన్నికల సంఘం ఆదేశించిన ఇంటింటి ఓటర్ల జాబితా సర్వే పరిశీలన ఈ నెల 21వ తేదీలోగా బూత్ లెవల్ ఆఫీసర్లు పూర్తి చేయాలని ఆర్‌డిఒ జె.సీతారామారావు ఆదేశించారు. జి.మేడపాడు, పెదబ్రహ్మదేవంలో బిఎల్‌ఒలు నిర్వహిస్తున్న డోర్ టూ డోర్ ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమంను ఆర్‌డిఒ బుధవారం తనిఖీ చేసి పరిశీలించారు. నిభందనలకు అనుగుణం సిబ్బంది సర్వే పూర్తి చేయాలని లోపాలకు తావులేకుండా చూడాలని ఆర్డీఒ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఎస్.లక్ష్మీనరసకుమారి, సూపర్‌వైజర్ ఆర్.శ్రీనివాసు పాల్గొన్నారు.

నేడు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు ఎంఇఒ వైవి.రామకృష్ణయ్య చెప్పారు. పాఠశాలకు హాజరైన వారికి గురువారం, హాజరుకాని వారికి శుక్రవారం మాత్రలు పంపిణీ చేస్తారని చెప్పారు.

గర్భిణులకు భోజన సదుపాయం

ప్రజాశక్తి- రౌతులపూడి

మండల కేంద్రమైన రౌతులపూడి ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన పలు గ్రామాల గర్భిణులకు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎంఎల్‌ఎ పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జి.రమణమ్మ, జెడ్‌పిటిసి గొల్లు లక్ష్మణ మూర్తి, వైస్ ఎంపిపి లక్ష్మీ భాస్కరబాబు, డిసిసిబి డైరెక్టర్ మధు, వైద్యాధికారి జానకీ దేవి పాల్గొన్నారు.

మేజర్ డ్రెయిన్ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం పట్టణ పరిధిలోని 10వ వార్డులో రూ.10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న మేజర్ డ్రెయిన్ నిర్మాణ పనులను బుధవారం వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించారు. అనంతరం ఆయన వార్డు పరిధిలో నిర్మాణంలో ఉన్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ డిఇ ఆదినారాయణరావు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రతి పంచాయతీలోనూ మొక్కలు విరివిగా నాటి పర్యావరణ పరిరక్షణకు అందరూ పాటుపడాలని ఎంపిపి రాయుడు సునీత అన్నారు. పటవల సర్పంచ్ పినపోతు చిన్నకామేశ్వరరావు ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ వద్ద నా భూమి నాదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణాన్ని కాపాడాలని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, ఉపాధి హామీ ఎపిఒ అన్నపూర్ణ , పంచాయతీ కార్యదర్శులు రమణమ్మ, మోహన్ పాల్గొన్నారు.

రెవెన్యూ జాయింట్ సెక్రటరీగా తహశీల్దార్ పోతురాజు

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా యూనిట్ జాయింట్ సెక్రటరీగా తాళ్ళరేవు తహశీల్దారు ఎస్.పోతురాజు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ఆయనను పలువురు అభినందించారు. కార్యాలయ సిబ్బంది, విఆర్‌ఒలు పోతురాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిటి సూరిబాబు, ఆర్ఐ. రవితేజ, సిబ్బంది నాగార్జున, మండలంలోని విఆర్వోలు వీఆర్ఏలు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలు సిద్ధం చేయాలని ఆదేశం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

లబ్ధి దారులకు అందించేందుకు టిడ్కో గహాలను సిద్ధం చెయ్యాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజకవర్గ దవులూరి దొరబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం పిఠాపురం రోడ్డులోని ఉప్పువారి సత్రం ఎదురుగా నిర్మించిన జి ప్లస్ టు టిడ్కో గృహ సముదాయాలను హౌసింగ్ చైర్మన్ దొరబాబు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన హౌసింగ్, ట్రాన్స్ కో అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, హౌసింగ్, ట్రాన్స్ కో అధికారులు, వైసీపీ రాష్ట్ర నాయకులు ఆవాల లక్ష్మీ నారాయణ, కౌన్సిలర్ పాగా సురేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఆదివాసీ దినోత్సవం

ప్రజాశక్తి- రౌతులపూడి, గండేపల్లి

మండలంలోని గుమ్మరేగుల సెంటర్లో ఆదివాసీ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపిపి గంటిమల్ల రాజ్యలక్ష్మి, ఆదివాసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంటిమల్ల సత్తిబాబు, వార్డెన్ అప్పారావు, ఎఫ్ఎస్ఒ నాగేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. అనంతరం మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గండేపల్లి మండలం కె.గోపాలపురంలో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పందిరి దుర్గా ప్రసాద్ ఆదివాసి జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కోనపర్తి అర్జునుడు, పందిరి బాలరాజు, అడ్డాల గాంధీ, ఇరట సుబ్రమణ్యం, నువ్వా నూకరాజు, పందిరి కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

ఆహారపు అలవాట్లతో మధుమేహం నియంత్రణ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సుగర్ వ్యాధి నుంచి దూరం అవ్వాలంటే దైనందిన జీవితంలో ఆహారపు అలవాట్లను మార్చుకోవడం ద్వారా సుగర్ (మధుమేహం) వ్యాధి నుంచి బయటపడవచ్చని విజన్ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ మహోన్నత్ పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ శ్రీ భీమేశ్వర ఆధ్వర్యంలో బుధవారం సుగర్ వ్యాధిపై అవగాహనా సదస్సు సత్యనారాయణపురం సచివాలయంలో నిర్వహించారు. లయన్స్ అధ్యక్షుడు కె విజయకష్ణ, నాయకులు సేపేని సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో డాక్టర్ మహోన్నత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ మానసిక ఒత్తిడి, వంశ పారంపర్యంగా సుగర్ వ్యాధి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కార్యదర్శి ఎస్ఆర్‌వైవిఆర్.ప్రసాద్, నాయకులు చిత్తులూరి వీర్రాజు(రాజా), కర్రి ఆదినారాయణ, గుండు శంకరరావు, సింగవరపు సత్యనారాయణ, మేకా శ్రీనివాస్, మాజేటి కృష్ణ పాల్గొన్నారు.

వైద్య విద్యలో టాపర్‌గా చందన

ప్రజాశక్తి-పెదపూడి

గొల్లలమామిడాడకు చెందిన డాక్టర్ సబ్బెళ్ళ చందన వైద్య విద్యారంగంలో టాపర్‌గా నిలిచారు. వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీ నుంచి డాక్టర్ వైఎస్ఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ సైకియాట్రీలో పీజీ టాపర్‌గా డాక్టర్ సబ్బెళ్ల చందన నిలిచినట్టు విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు. సొసైటీ చైర్మన్ అమ్మిరెడ్డి కుమార్తె చందనను ఎంఎల్‌ఎలు సూర్యనారాయణరెడ్డి, ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి, నాయకులు కర్రి వీర్రెడ్డి, ఎస్.కృష్ణారెడ్డి, జెడ్‌పిటిసి వేపకాయల వెంకటలక్ష్మి, ఎంపిఇ కేతా తులసి శ్రీనివాస్, సర్పంచ్ లంకా మున్నీ, ఉప సర్పంచ్ మేడపాటి తాతారెడ్డి, వైస్ ఎంపిపి ద్వారంపూడి పద్మా వెంకటరెడ్డి, సత్తి భగవాన్ రెడ్డి అభినందించారు.

బాలింతలు, గర్భిణులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి -కరప

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలింతలకు గర్భిణులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసిన డాక్టర్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి కుమార్, ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ ఎంపిపి శ్రీలక్ష్మి సత్తిబాబు, జడ్‌పిటిసి యాళ్ల సుబ్బారావు, పెనుగుదురు సర్పంచ్ వెంకట మాధవి పాల్గొని హాస్పటల్ అభివద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. మౌలిక సదుపాయాలకు నిధులను మంజూరు చేయించి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. రామకంచి నగర్ కాలనీలోని అంగన్వాడి పాఠశాలలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించి గర్భిణీకి బాలింతలకుకు సర్పంచి భోగిరెడ్డి సూర్యనారాయణ పౌష్టిక ఆహారం కిట్లను అందించారు.

జార్జిపేటలో ఉమ్మడి సర్పంచ్ అభ్యర్థి

ప్రజాశక్తి-తాళ్లరేవు

మండలంలో జార్జి పేట పంచాయతీ సర్పంచ్, నీలపల్లి, తాళ్లరేవులో వార్డు సభ్యుల ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలయ్యింది. పంచాయితీ సర్పంచ్ పదవికి పోటీ అనివార్యం కానుంది. ఈ మేరకు తెలుగుదేశం, జనసేన పార్టీలు తమ ఉమ్మడి అభ్యర్థిని బుధవారం ప్రకటించాయి. ఈ సందర్భంగా పంచాయతీలో ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు గుత్తుల నాగేశ్వరరావు భార్య గుత్తుల సత్యవేణిని ఉమ్మడి అభ్యర్థిగా బుధవారం ప్రకటించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు అత్తిలి బాబురావు, టిడిపి కార్యదర్శి కట్ట త్రిమూర్తులు మేరకు ప్రకటించారు.

18వ డివిజన్‌లో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

టిడిపి భవిష్యత్తు గ్యారెంటీ మహాశక్తి కార్యక్రమంలో భాగంగా 18వ డివిజన్‌లో బుధవారం కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజల బతుకులు చిందరవందర అయిపోయాయని, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారని, కూలి పని చేసుకునే శ్రామికుడు నుండి పై స్థాయి వ్యాపారస్తుల వరకు అగమ్యగోచరంగా ఉన్నారన్నారు. రాష్ట్ర జనాభాలో సగం మంది ఉన్న మహిళలు రాష్ట్ర ప్రగతి కోసం, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం వైసిపి ప్రభుత్వ విధానాలను ప్రజలకు తెలిపారు. మల్లిపూడి వీరు, బొడ్డు శివాజీ, మల్లాడి ప్రసాద్, కోనాడ ప్రకాశ్ పాల్గొన్నారు.

In the Court of the Hon'ble I Addl. District Judge, Eluru
M.V.O.P. 212/2019

Between:
Jagata Satyanarayana ...*Petitioner*
AND
Jasti Bose Babu & 2 Others ...*Respondents*

పై నెంబరు పిటీషన్‌లో 1వ రెస్పాండెంటు అయిన శ్రీ జాస్తి బోసుబాబు, S/o. సీతారామయ్య, డ్రైవరు, బస్ నంబరు KV 5 K 0297, C/o. వి.వి.కృష్ణారావు, పటమట, విజయవాడ మరియు 2వ రెస్పాండెంటు అయిన శ్రీ నరసింహమూర్తి, S/o. జవహర్ వివేక్, వివేక్ పెట్రోల్ బంక్, సర్పవరం, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా అను వారికి నోటీసులు అమలు కొరకు **ది. 11-08-2023 కి వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజున ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వకీలు గారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల వారి పరోక్షమందు పిటీషను సంగతులు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఏలూరు **E.SRINIVASA BABU**
ది.6-8-23 Advocate, Eluru

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు అయిన **వనవాడి లోవరాజు,** S/o. **కనకరాజు,** నివాసం డోర్ నెం. 2-55, కె.ముంజవరం గ్రామం, అంబాజీపేట మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా గారి యొక్క సంజాయిషీపై ఈ పబ్లిక్ నోటీసు ఇచ్చుచున్నాను.

1. నా క్లయింట్ మెసెర్స్ చోల మండలం ఇన్‌వెస్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, అమలాపురం బ్రాంచ్ నందు అప్పు తీసుకొని యున్నారు. ముత్యాల గోపాలకృష్ణ గారు నా క్లయింట్ అయిన వనవాడి లోవరాజు పేరున, ఈ క్రింది సూచించిన షెడ్యూలు ఆస్తి డాక్యుమెంట్ నెం. 2389/2021, తేది. 21-08-2021న తేదీన రిజిష్టరీ చేసియున్నారు.

2. కాబట్టి ఈ క్రింది షెడ్యూలు ఆస్తి గురించి ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు గాని, క్లయిములు గాని, హక్కులు గాని, అభ్యంతరములు గాని ఉన్న యెడల ఈ క్రింది సంతకము వారికి డాక్యుమెంట్లు ప్రూఫ్‌లతో సహా ఈ ప్రకటన వెలువడిన 7 దినములలో అభ్యంతరములు తెలియచేయవలెను. లేని యెడల ఈ షెడ్యూలు ఆస్తిపై ఏవిధమైన క్లయిములు, అభ్యంతరములు లేవని తదుపరి చర్యలు తీసుకొనబడును.

<u>షెడ్యూలు ఆస్తి వివరం:</u> డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, (పూర్వపు తూర్పుగోదావరి జిల్లా), అంబాజీపేట సబ్ రిజిష్ట్రర్, పి.గన్నవరం మండలం, ముంజవరం గ్రామపంచాయితీ ఏరియా, ముంజవరం గ్రామం తాలూకు జిరాయితీ మెరక రివిజన్ సర్వే నెం. 46/2బి లో పూరా య. 0-28 సెంట్లులో య. 0-03 1/2 సెంట్లు చ॥గ॥ 169.4లుకు హద్దులు.
తూర్పు: నా క్లయింట్ యొక్క ఇల్లు మరియు ఖాళీ స్థలం - 44'. **దక్షిణం:** క్రయపర్చిన వారి తాలూకు మిగిలిన భూమి - 34'.8". **పడమర:** క్రయపర్చిన వారి తాలూకు మిగిలిన భూమి - 43'.10". **ఉత్తరం:** రోడ్ - 34'.10"
పై హద్దులలో గల భూమిన్ని, ఇందలి యీజిమెంటు హక్కులతో సహా.

టి.శాంతి కమల, అడ్వకేట్
అమలాపురం - 533201
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9866545823

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ
E.P. No.121/2022 in O.S.No.702/2020

Between:
మహ్మద్ భాషా ...DHr
మరియు
సాగిరాజు రవికుమార్ (died) మరియొకరు ...JDrs

To: సాగిరాజు విజయలక్ష్మి, W/o. సాగిరాజు రవికుమార్ (died), వయస్సు 39 సం॥లు, బిజినెస్, R/o. డో.నెం.3-222, గుడాలవారి సత్రం రోడ్, నందనవనమ్ వెంచర్, కొవ్వాడ గ్రామం, కాకినాడ రూరల్ మండలం.

పై నెంబరు అమలు గ్రంథములో షెడ్యూలు మార్పుచేయమని కోరుచూ DHr పిటిషన్ దాఖలు చేసినారు. మరియు సదరు పిటిషన్ 2వ JDr అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక ఉద్దేశ పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.14-08-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై అమలు గ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

కొయ్య దమయంతి, కొయ్య నాగజ్యోతి
అడ్వకేట్స్, కాకినాడ, సెల్: 6301554476

మహారాజశ్రీ 4వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 91/2022

Between:
State Bank of India, R.A.S.M.E.C.C. & S.A.R.C., Danavaipeta, Rajahmundry, Rep. by its Manager, Palati Bhaskara Rao, S/o. Appa Rao, 56 years, Rajahmundry, SARC Wing, ...*Plaintiff*
AND
1. Cheeli Ananda Rao, S/o. Udalayya, Christian, aged 40 years, Business, D.No. 4-55, Ambedkar Street, Peravaram, Atreyapuram, E.G.Dist.,
2. Cheeli Bhagyalakshmi, W/o. Ananda Rao, Christian, aged 28 years, Business, D.No. 4-55, Ambedkar Street, Peravaram, Atreyapuram, E.G.Dist., ...*Defendants*

పై నెంబరు దావాలో 1, 2 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 22-8-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఎం.గోపాలకృష్ణ
రాజమండ్రి అడ్వకేట్, విద్యానగర్
8-8-23 రాజమండ్రి, 9246632656

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A.No.563/2022 in O.S.No.185/2015

Between:
Yalla Vimala Kumari, W/o.Subbarao, Hindu, Aged 57 Yrs, House Wife, resident of D.No.308, T.R.R. Quarters, Vidya Nagar, Nallakunta, Hyderabad ...Petitioner/Plaintiff
And
Kondepudi Raju (Died) and Others ...Respondents/Defendants
2.Kondepudi Venkata Ramana, Wife of Kondepudi Raju (Late), Hindu, Aged 50 Yrs, House wife, Resident of D.No.5-169, Raghavendra Nagar, Bommuru, Rajamahendravaram Rural Mandal.
3.Kondepudi Prasad Kumar, S/o.Kondepudi Raju (Late), Hindu, Aged 33 Yrs, Nil, Resident of D.No.5-169, Raghavendra Nagar, Bommuru, Rajamahendravaram Rural Mandal.
...Respondents 2&3/ (Proposed LR's of the deceased Defendant)

పై నెంబరు గ్రంథంలో **2,3** రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపిన మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది.16-8-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **పి.నందకిషోర్**
తేది.9-8-2023 అడ్వకేట్, రాజమండ్రి.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A.No.562/2022 in O.S.No.185/2015

Between:
Yalla Vimala Kumari, W/o.Subbarao, Hindu, Aged 57 Yrs, House Wife, resident of D.No.308, T.R.R. Quarters, Vidya Nagar, Nallakunta, Hyderabad ...Petitioner/Plaintiff
And
Kondepudi Raju (Died) and Others ...Respondents/Defendants
2.Kondepudi Venkata Ramana, Wife of Kondepudi Raju (Late), Hindu, Aged 50 Yrs, House wife, Resident of D.No.5-169, Raghavendra Nagar, Bommuru, Rajamahendravaram Rural Mandal.
3.Kondepudi Prasad Kumar, S/o.Kondepudi Raju (Late), Hindu, Aged 33 Yrs, Nil, Resident of D.No.5-169, Raghavendra Nagar, Bommuru, Rajamahendravaram Rural Mandal.
...Respondents 2&3/ (Proposed LR's of the deceased Defendant)

పై నెంబరు గ్రంథంలో **2,3** రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపిన మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది.16-8-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **పి.నందకిషోర్**
తేది.9-8-2023 అడ్వకేట్, రాజమండ్రి.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా
I.A. 559/2023
M.V.O.P. 512/2019

Between:
Samudayapalepu Siva Durga Prasad, being minor represented by Father and next Friend Veera Venkata Ramana. ...*Petitioner*
AND
R-1: Chebolu Vamsi Prakash and 3 others.
R-4: Talisetti Veerababu, C/o. Alcondi Krishna Sarma, S/o. Vyasa Murthy, Near Ratnagiri Resorts back side, Bendapudi Village, Thondangi Mandal - 533409. ...*Respondent No.4*

పై నెంబరు M.V.O.P. లో 4వ రెస్పాండెంట్‌గా చేర్చమని సదరు కోర్టు నందు పిటిషను వేసియున్నందున Talisetti Veerababu ను R4 గా నోటీసు పంపిన అమలు కానందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు 4వ రెస్పాండెంట్ **ది. 21-08-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై M.V.O.P. లో మీకు ఆక్షేపణలున్న తెలుపుకొనవలెను. లేనియెడల సదరు M.V.O.P. లో మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

బి.వి.ఎస్.టి.రామారావు
రాజమండ్రి అడ్వకేట్, గోరక్షణపేట
08-8-2023 రాజమండ్రి

In the Court of III Addl. Judicial First Class Magistrate, Kakinada
M.C. 57/2022
Crl. M.P. 1211/2023

Between:
1. Kancharla Veera Venkata Satya Ratnavathi @ Batchu Ranisri, W/o. Kancharla Suneel Kumar Gupta @ K.V.V.S.S.S.Kumar Gupta, aged 35 years, D.No. 51-10-33, Puram vari Street, Jagannaickpur, Kakinada.
2. Kancharla Bhanu Anjani Sri Sahasra Sulochana (being Minor represented by her mother by name Kancharla Veera Venkata Satya Ratnavathi @ Batchu Ranisri who is the 1st Petitioner), aged 6 years of D.No. 51-10-33, Puram vari Street, Jagannaickpur, Kakinada, KJCJ. ...*Petitioners*
AND
R-1: Kancharla Suneel Kumar Gupta @ Kancharla Veera Venkata Surya Satya Suneel Kumar Gupta, S/o. K.Purnachandra Rao, aged 38 years, D.No. 6-85, Kancharla vari Street, Kadali Village - 533248, Razole Mandal. ...*Respondent*

పై నెంబరు M.C. 57/2022 కేసులో రెస్పాండెంటు అయిన Kancharla Suneel Kumar Gupta గారికి ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారు సమన్లు పంపినను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున పై నెంబరు M.C. 57/2022 కేసు **ది. 18-08-2023వ తేదీన మీరు ఉదయం 10.30 ని॥లకు** మీరు గాని మీ వకీలు ద్వారా గాని స్వయంగా హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉంటే తెలియపరచుకోవలెను. లేనియెడల మీకు పరోక్షంగా తీర్మానించబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

S.SAYEED AHMED
Advocate, Kakinada
Cell: 9704929329

PUBLIC NOTICE

This Public Notice is given on instruction of my client **VANAVADI LOVARAJU,** Son of **KANKARAJU,** resident of Door No. 2-55, K.Munjavaram Village, Ambajipeta Mandal, Dr. B.R.Ambedkar Konaseema District, Andhra Pradesh.

1. My client borrowing loan from **M/S. CHOLAMANDALAM INVESTMENT AND FINANCE COMPANY LIMITED (CIFCL),** Amalapuram Branch. Muthyala Gopalakrishna executed Registered Sale Deed on 21-08-2021 under Document No. 2489/2021 in favour of Vanavadi Lovaraju for below mentioned property.

2. Therefore this Public Notice is issued to all, that any body has claim/ right/ objection over the schedule property, they shall come forward with documentary proof within Seven days from the date of this notice to the under signed, else it shall be deemed that there are no claims or objections over the schedule property, and the transaction will be proceeded with.

<u>SCHEDULE</u>

Dr. B.R.Ambedkar Konaseema District, Previously East Godavari District, Ambajipeta Sub Registry, P.Gannavaram Mandal, Munjavaram Grama panchayat area, Munjavaram Village, Zeroit Dry, R.S. No. 46/2B an extent of Ac. 0-03 1/2 cents equalant to 169.4 square yard site in Ac. 0-28 cents bounded by:
EAST: House and site of Claimant - 44'
SOUTH: Land of executants - 34'.8"
WEST: Land of executants - 43'.10"
NORTH: Road - 34'.10"
With all easementary rights therein.

T.SANTHI KAMALA, Advocate
Amalapuram - 533201
Dr. B.R.Ambedkar Konaseema District
Cell: 9866545823

పబ్లిక్ నోటీసు

నా క్లైయింట్ అయిన నల్లి రంజిత్‌కుమార్ S/o. చిరంజీవి, నివాసం: డోర్ నెం. 4-95, కేశనపల్లి గ్రామం, మల్కిపురం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వారి యొక్క సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

1. నా క్లైయింట్ మెసెర్స్ చోలమండలం ఇన్వెస్మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెట్, (సి ఐ ఎఫ్ సి ఎల్) అమలాపురం బ్రాంచ్ నందు అప్పు తీసుకొనుచున్నారు. నల్లి రామదాసు గారు డాక్యుమెంట్ నెం. 3424/2015, తేది. 12-10-2015వ తేదీన నల్లి బాల శేఖర్, నల్లి అనిల్, నల్లి రంజిత్ కుమార్ లకు రిజిస్టర్డ్ దానపట్టా ద్వారా ఆస్తిని సంక్రమింప చేసినారు. తదుపరి నల్లి బాల శేఖర్, నల్లి అనిల్ ఇరువురు వారి సోదరుడైన నల్లి రంజిత్‌కుమార్ కు డాక్యుమెంట్. నెం.252/2020, తేది. 23-01-2020వ తేదీన వారి యొక్క 2/3 వంతు వాటాను హక్కు విడుదల దస్తావేజు వారి సోదరుడైన నల్లి రంజిత్ కుమార్ కు రిజిస్టర్ చేసి ఉన్నారు. ఈ దిగువ ఆస్తిపై కేవలం నల్లి రంజిత్ కుమార్ గారికి మాత్రమే ఆస్తి హక్కు ఉన్నది. కావున యావన్మందికి ఈ క్రింది షెడ్యూలు ఆస్తి గురించి ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు గాని, క్లెయిములు గాని, హక్కులు గాని ఉన్న యెడల ఈ క్రింది ఉదహరించిన లాయరు గారికి డాక్యుమెంట్లు ప్రూఫ్‌తో సహా ఈ ప్రకటన వెలువడిన 7 దినములలో అభ్యంతరములు లిఖితపూర్వకముగా అందజేయవలెను. లేని యెడల ఈ షెడ్యూలు ఆస్తిపై ఏ విధమైన క్లెయిములు, అభ్యంతరములు లేవని తదుపరి చర్యలు తీసుకొనబడును.

<u>షెడ్యూలు ఆస్తి వివరం:</u> డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, (పూర్వపు తూర్పుగోదావరి జిల్లా) రాజోలు సబ్ రిజిస్ట్రరీ, మల్కిపురం మండలం, కేశనపల్లి గ్రామం, కేశనపల్లి పంచాయతీ జిరాయితి మేరక రివిజన్ సర్వే నెం.278/5 లో విస్తీర్ణం 0.20 సెంట్లు స్థలం, సమానంగా 968 చదరపు గజాలు స్థలం, సమీప డో.నెం 4-98 పూర ఎ. 1.79 సెంట్లుకు హద్దులు:
తూర్పు: అప్పారి జానకి రామయ్య గారి పొలం
దక్షిణం: గంటా విద్యగీత గారి పొలం
పడమర: పంచాయతీ రోడ్డు
ఉత్తరం: ఓగూరి ధనరాజు గారి పొలం
పై హద్దులలో గల స్థలము ఇందలి యీజిమెంటు హక్కులతో సహా.

టి.శాంతి కమల, అడ్వకేట్
అమలాపురం - 533201
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9866545823

PUBLIC NOTICE

This Public Notice is given on instruction of my client **ATHILI RAMAKRISHNA,** Son of **VENKATA SATYANARAYANA,** Resident of Door No. 3-49/1, Somidevarapalem Village, Mummidivaram Mandal, Dr. B.R.Ambedkar Konaseema District.

1. My client borrowing loan from **M/S. CHOLAMANDALAM INVESTMENT AND FINANCE COMPANY LIMITED** (CIFCL), Amalapuram Branch. 1) Athili Ramakrishna, 2) Athili Sribhargavi, 3) Athili Gowri Madhavi, and 4) Athili Durga Sanjeev partitioned their joint family properties on 27-11-2018 under Document No. 3037/2018, in which Athili Ramakrishna has got 'B' Mark schedule property which was mentioned below.

2. Therefore this Public Notice is issued to all, that any body has claim/ right/ objection over the schedule property, they shall come forward with documentary proof within Seven days from the date of this notice to the under signed, else it shall be deemed that there are no claims or objections over the schedule property, and the transaction will be proceeded with.

<u>SCHEDULE</u>

East Godavari District Presently Konaseema District, Mummidivaram Sub Registry, Mummidivaram Mandal, Mummidivaram Village, Mummidivaram Nagara Panchayat, Gramakantam, R.S. No. 596/9 an extent of 205.55 square yards site with RCC Upstair Building bearing Door No. 8-31 out of full Ac. 0-99 cents 'B' Mark share in Partition Deed bounded by:
EAST: House and Kaki Biravamurthy - 37'
SOUTH: House of Idukuri Srinivas - 50'
WEST: House of Guthula Vishnukantham - 37'
NORTH: Road - 50'
With all easementary rights therein.

T.SANTHI KAMALA, Advocate
Amalapuram - 533201
Dr. B.R.Ambedkar Konaseema District
Cell: 9866545823

PUBLIC NOTICE

This Public Notice is given on instruction of my client **NALLI RANJITH KUMAR,** Son of **CHIRANJEEVI,** Resident of Door No. 4-95, Kesanapalli Village, Malikipuram Mandal, Dr. B.R.Ambedkar Konaseema District.

1. My client borrowing loan from **M/S. CHOLAMANDALAM INVESTMENT AND FINANCE COMPANY LIMITED** (CIFCL), Amalapuram Branch. Nalli Ramadasu executed Registered Gift Settlement Deed dated 12-10-2015 under Document No. 3424/2015 in favour of Nalli Bala Shekar, Nalli Anil and Nalli Ranjith Kumar. Later Nalli Balasekar and Nalli Anil executed Registered Relinquishment Deed in favour of Nalli Ranjith Kumar on 23-01-2020 under Document No. 252/2020 for their 2/3rd share in the schedule property and Nalli Ranjith Kumar only became owner for below mentioned property.

2. Therefore this Public Notice is issued to all, that any body has claim/ right/ objection over the schedule property, they shall come forward with documentary proof within Seven days from the date of this notice to the under signed, else it shall be deemed that there are no claims or objections over the schedule property, and the transaction will be proceeded with.

<u>SCHEDULE</u>

Dr. B.R.Ambedkar Konaseema District, previously East Godavari District, Razole S.R.O., Malikipuram Mandal, Kesanapalli Grama Panchayat Area, Kesanapalli Village, Zeroit Dry, R.S. No. 278/5 an extent of Ac. 0-20 cents equalant to 968 square yards site nearer Door No. 4-98 out of full Ac. 1-79 cents bounded by:
EAST: Land of Appari Janakiramayya.
SOUTH: Land of Ganta Vidyageetha.
WEST: Panchayat Road.
NORTH: Land of Oguri Dhanaraju.
With all easementary rights therein.

T.SANTHI KAMALA, Advocate
Amalapuram - 533201
Dr. B.R.Ambedkar Konaseema District
Cell: 9866545823

పబ్లిక్ నోటీసు

నా క్లైయింట్ అయిన అత్తిలి రామకృష్ణ S/o. వెంకట సత్యనారాయణ, నివాసం డోర్ నెం.3-49/1, సోమిదేవరపాలెం గ్రామం, ముమ్మిడివరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వారి యొక్క సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

1. నా క్లైయింట్ మెసెర్స్ చోలమండలం ఇన్వెస్మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెట్, (సి ఐ ఎఫ్ సి ఎల్), అమలాపురం బ్రాంచ్ నందు అప్పు తీసుకొనుచున్నారు. నా క్లైయింట్ అయిన అత్తిలి రామకృష్ణ, అత్తిలి శ్రీభార్గవి, అత్తిలి గౌరీ మాధవి, అత్తిలి దుర్గ సంజీవ్ పేరున ఈ క్రింది సూచించిన షెడ్యూలు ఆస్తి డాక్యుమెంట్. నెం. 3037/2018, తేది. 27-11-2018వ తేదీన వారు ఆస్తిని విభజించుకొని ఉన్నారు. నా క్లెయింట్ అత్తిలి రామకృష్ణకు బి వాటా సంక్రమించినది. కావున యావన్మందికి ఈ క్రింది షెడ్యూలు ఆస్తి గురించి ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు గాని, క్లెయిములు గాని, హక్కులు గాని ఉన్న యెడల ఈ క్రింది ఉదహరించిన లాయరు గారికి డాక్యుమెంట్లు ప్రూఫ్‌తో సహా ఈ ప్రకటన వెలువడిన 7 దినములలో అభ్యంతరములు లిఖితపూర్వకముగా అందజేయవలెను. లేని యెడల ఈ షెడ్యూలు ఆస్తిపై ఏ విధమైన క్లెయిములు, అభ్యంతరములు లేవని తదుపరి చర్యలు తీసుకొనబడును.

<u>షెడ్యూలు ఆస్తి వివరం:</u> డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, (పూర్వపు తూర్పుగోదావరి జిల్లా) ముమ్మిడివరం సబ్ రిజిష్టరీ, ముమ్మిడివరం మండలం, ముమ్మిడివరం గ్రామం, ముమ్మిడివరం నగర పంచాయతీ గ్రామ కంఠం రివిజన్ సర్వే నెం.596/9 లో విస్తీర్ణం 205.55 చదరపు గజాలు ఖాళీ స్థలం డో.నెం 8-31లో ఆర్‌సిసి మేడ పూరా ఎ. 0-99 సెంట్లుకు హద్దులు:
తూర్పు: కాకి భైరవమూర్తి గారి ఇల్లు -37'
దక్షిణం: ఇందుకూరి శ్రీనివాస్ గారి ఇల్లు -50'
పడమర: గుత్తుల విష్ణుకాంతం గారి ఇల్లు -37'
ఉత్తరం: రోడ్డు -50'. పై హద్దులలో గల స్థలము, మేడ ఇందలి యీజిమెంటు హక్కులతో సహా.

టి.శాంతి కమల, అడ్వకేట్
అమలాపురం - 533201
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9866545823

ప్రకటన

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ
O.S.No.125/2017

<u>Between :</u>
సత్తి శ్రీనివాస రెడ్డి ...వాది
మరియు
ఆకుల నాగ వెంకట ఫణీంద్ర కుమార్ (Died).
ప్రతివాదులు మరియు ఇతరులు.

<u>ప్రతివాది నెం.2 :</u> **ఆకుల సునీత, భర్త : (లేటు) ఆకుల నాగ వెంకట ఫణీంద్ర కుమార్,** వయస్సు, 41 సం॥లు, నివాసం : డి.నెం.2-223/6, వలసపాకల, కాకినాడ రూరల్, కాకినాడ జిల్లా.

<u>ప్రతివాది నెం.3 :</u> **ఆకుల భగవత్, వయస్సు 18, తండ్రి : (లేటు) ఆకుల నాగ వెంకట ఫణీంద్ర కుమార్,** నివాసం : డి.నెం.2-223/6, వలసపాకల, కాకినాడ రూరల్, కాకినాడ జిల్లా.

<u>ప్రతివాది నెం.4 :</u> **ఆకుల మణి,** వయస్సు 15 సం॥లు, **తండ్రి : (లేటు) ఆకుల నాగ వెంకట ఫణీంద్ర కుమార్,** నివాసం: డి.నెం.2-223/6, వలసపాకల, కాకినాడ రూరల్, కాకినాడ జిల్లా.

ప్రతివాదులు 3,4 మైనర్లు అయినందున **Natural Gardian** తల్లి మరియు సంరక్షకురాలు ప్రతివాది నెం.2

పై నెంబరు దావాలో గౌరవ శ్రీ కోర్టు వారు ప్రతివాది నెం.2 నకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. సదరు ప్రతివాది నెం.2 (ఆకుల సునీత, భర్త : (లేటు) ఆకుల నాగ వెంకట ఫణీంద్ర కుమార్) కోర్టుకు హాజరు నిమిత్తం **ది.21-8-2023 తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు నంబరు కోర్టుకు హాజరై మీరు గాని, మీ తరుపు ప్లీడరు గారి ద్వారా గాని ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

డి.అశోక్ కుమార్ M.A.,M.A., LLB.,
వాది తరపున న్యాయవాది
శ్రీనివాసా నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా,
సెల్ : 98483 18234